మీ వార్త
తెలుగు డిజిటల్ దినపత్రిక

# ఖమ్మం
# భద్రాద్రి కొత్తగూడెం

ఆదివారం
1 జూన్ 2025
పేజీలు : 4

@mvaartanews
www.mivaartanews.com

## ఐటిడిఏ ప్రాంగణంలోని గిరిజన మ్యూజియంను అభివృద్ధికి మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ న్యూఢిల్లీ వారు కోటి రూపాయలు నజరానా ప్రకటించింది.

ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్.



**భద్రాచలం మే 31 మీ వార్త:**

శనివారం తన ఛాంబర్ లో ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు అభివృద్ధి కొరకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ కు ఐటీడీఏ యూనిట్ అధికారులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంతరించి పోతున్న ఆదివాసి గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు నేటితరం గిరిజన యువతి, యువకులు తెలుసుకొని సాంప్రదాయాలను కొనసాగించుకునే విధంగా ఈ మ్యూజియంను పర్యాటకులకు కనువిందు కలిగేలా రూపొందించి గత నెల ఏడవ తారీఖు నాడు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందని, ఆ రోజు నుండి ఈరోజు వరకు సందర్శకులు తండోప తండాలుగా వచ్చి గిరిజన మ్యూజియం సందర్శించి ఆదివాసి వంటకాలను చవిచూస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క మ్యూజియంను సందర్శించి పాత తరం కళాఖండాలను చూసి అన్ని ఐటీడీఏలలో ట్రైబల్ మ్యూజియం ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేస్తామని తెలియజేయడం జరిగిందని అన్నారు. శుక్రవారం హైదరాబాదు లోని తాజ్ బంజారాలో మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ న్యూ ఢిల్లీ వారు ఏర్పాటుచేసిన కాన్ఫరెన్స్లో తనకు ఆహ్వానం పలికినందున ట్రైబల్ మ్యూజియంలో ఏర్పాట్లు చేసిన పాత తరం ఆదివాసి గిరిజనుల కళాఖండాల గురించి క్లుప్తంగా వివరించడం జరిగిందని అన్నారు. అనంతరం తెలంగాణ పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, ట్రైబల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శరత్ ట్రైబల్ మ్యూజియంలో పొందుపరిచిన కళాఖండాలను కాన్ఫరెన్స్లో వివరించి మ్యూజియం ఏర్పాటుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న ఐ టి డి ఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ను అభినందించి ఘనంగా సన్మానించారు. మ్యూజియం అభివృద్ధి కొరకు కోటి రూపాయల నజరానా ప్రకటించిన మినిస్టర్ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ న్యూఢిల్లీ ప్రతినిధులకు అభినందనలు తెలిపారు.

## పొగాకు రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి





కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్. సరిత

**కొత్తగూడెం మే 31 మీ వార్త ఆర్ సి:**

తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ వారి ఆదేశాను ప్రకారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జిల్లా కోర్టు సమావేశ మందిరంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, న్యాయశాఖ ఉద్యోగులు, కోర్ట్ డ్యూటీ పోలీసు వారి చేత మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్.సరిత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగ ఆమె మాట్లాడుతూ పొగాకు వాడడంతో రోగాల బారిన పడుతున్నారని, పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని తెలిపారు. పొగాకు ఉత్పత్తుల వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజలలో విస్తృత అవగాహన కల్పించవలసిన ఆవశ్యకత ఉందని అన్నారు. యువత పొగాకు ఉత్పత్తులు వినియోగించకుండా చూడాలని ఈ విషయంలో తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు వారి అలవాట్లను గమనించాలని అన్నారు. పొగాకు, సిగరెట్, ఆల్కహాల్ వినియోగం వలన గుండె జబ్బులు, నోటి క్యాన్సర్, లంగ్ క్యాన్సర్ వస్తుందని మరియు మనిషి బలహీన పడిపోవడం, వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కె. కిరణ్ కుమార్, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి రవికుమార్, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎం. రాజమల్లు, పీ.పి పీవీడీ లక్ష్మి, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, న్యాయవాదులు, ఏ.వో జె. కిరణ్ కుమార్, న్యాయశాఖ ఉద్యోగులు, కోర్ట్ డ్యూటీ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు బొమ్మెర శ్రీనివాస్ విన్నపం.

**కొత్తగూడెం మే 31 మీ వార్త ఆర్ సి:**



ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాల అభివృద్ధి సంక్షోభంలో పడింది ప్రభుత్వం ఆదుకోవాలి కోరారు. తెలంగాణ రాష్ట్రంలో సగం భూభాగం వెనుకబడ్డ ఏజెన్సీ ప్రాంతం ఎస్సీ కులాల అభివృద్ధి సంక్షోభంలో పడిందని అభివృద్ధిలో వెనుకబడ్డ ఎస్సీ కులాలకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం అన్యాయం చేసిందని కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కు షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ వినతి పత్రం అందజేశారు.కొత్తగూడెం రుద్రంపూర్ సింగరేణి కాలరీస్ జిఎం ఆఫీస్ కార్యాలయం ప్రారంభోత్సవ సందర్భంగా శనివారం బట్టి విక్రమార్కను కలిసి గోడు వెలిబుచ్చారు.ఏజెన్సీ ప్రాంతంలో స్థానిక రిజర్వేషన్ జెడ్పిటిసి,ఎంపీటీసీ ఎస్సీ రిజర్వేషన్ జనరల్ లో కలపడం వల్ల లక్షలాదిమంది ఎస్సీ కులాల తరఫున రాజకీయ ప్రాతినిధ్యం లేకుండా అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.2025 స్థానిక ఎన్నికల్లో ఎస్సీ కులాల జడ్పిటిసి ఎంపీటీసీ రిజర్వేషన్ అమలు చేయాలని అన్నారు.తరతరాల సాగు భూములకు పోడు భూములకు ఆంక్షలు లేకుండా హక్కు పత్రాలు ఇచ్చి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. అభివృద్ధిలో వెనకబడ్డ ఎస్సీ కులాలను గిరిజనులతో పాటు అభివృద్ధి చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అభ్యుదయ వాది అంబేద్కర్ ఇష్టం డాక్టర్ మద్దెల శివకుమార్, షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి గౌరవ సలహాదారు సింగరేణి రిటైర్డ్ జిఎం అందె ఆనందరావు,మంద వెంకటేశ్వర్లు,షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు సలిగంటి కొమరయ్య,ఎనగంటి శ్రీనివాస్, మంగలిగిరి పుల్లయ్య,బల్లెం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు..

## కరాటే లో ఉచిత శిక్షణ అభినందనీయం.







సత్తుపల్లి సిఐ కిరణ్ కుమార్.

కరాటే శిక్షకుడికి అభినందనలు వెలువ.

**సత్తుపల్లి,మే, 31, మీ వార్త ఆర్ సి**

స్థానిక లైన్ బుడోకాన్ కరాటే హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో కరాటే నేషనల్ రేపరీ పిచ్చయ్య ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాలుగా కరాటే లో ఉచితంగా వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని సత్తుపల్లి సర్కిల్ పోలీస్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ అన్నారు. గత నెల రోజులుగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఉచిత వేసవి కరాటే శిక్షణ జరిగింది. శనివారం శిక్షణ ముగింపు సందర్భంగా పోటీలు నిర్వహించి విజేతలకు కరాటే బెల్టులు, ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు. పోలీస్ సీఐ కిరణ్ కుమార్ ముఖ్య అతిథిగా మాట్లాడుతూ...అనేక రంగాలు వ్యాపారాత్మకంగా మారిన నేపథ్యంలో కరాటే నేషనల్ రిఫరీ పిచ్చయ్య వేసవిలో ఉచిత శిక్షణ ఇవ్వడంతో పాటు ప్రోత్సాహక బహుమతులు అందజేయడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. విద్యార్థులు సెల్ఫోన్ కు బానిస కాకుండా ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని అన్నారు. విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ.... సమయపాలన, క్రమశిక్షణ, అంకితభావం గల పిచ్చయ్య ఈ ప్రాంతంలో వందల మందికి కరాటే లో శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. ఇక్కడ శిక్షణ పొందిన విద్యార్థులు దేశ విదేశాలలో ప్రతిభ కనబరిచి సత్తుపల్లి కీర్తి ప్రతిష్టలు పెంచారని పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, పట్టణ ప్రముఖులు పిచ్చియను ఘనంగా సత్కరించారు.

మీ వార్త
తెలుగు డిజిటల్ దినపత్రిక

నిజం నిప్పులాంటింది.. అబద్దం అద్దం లాంటిది

విలేకరులు కావలెను

ప్రముఖ సీనియర్ పాత్రికేయులు, మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సారథ్యంలో ఎన్నో సంచలనాత్మక కథనాలకు మారుపేరుగా నిలుస్తున్న మీ వార్త న్యూస్ డిజిటల్ దినపత్రికను ఆదరించాలని కోరుకుంటున్నాము.

ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.

మీ వార్త దిన పత్రికలో పనిచేయుటకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నీతి, నిజాయితీ నిబద్ధత పనిచేయుటకు ఉత్సాహవంతమైన యువకులు కావలెను.

సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది

ఈ క్రింది నెంబర్లకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు

93474 59049, 76619 92781

## కీర్తిశేషులు సూపర్ స్టార్ కృష్ణ జయంతి సందర్భంగా వృద్ధాశ్రమంలో కేక్ కటింగ్, అన్నదానం.





**ఖమ్మం మే 31 మీ వార్త:**

హీరో కృష్ణ 83వ జయంతి సందర్భంగా సూపర్ స్టార్ కృష్ణ మహేష్ సేన ఆధ్వర్యంలో దాసరి ఫౌండేషన్ శ్రీ దుర్గాభవాని వృద్ధుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు తోట రంగారావు, ఖమ్మం నగర అధ్యక్షులు మునగాల బాలు మాట్లాడుతూ సాహసానికి మారుపేరు, సంచలనానికి ఇంటిపేరు, మానవత్వానికి మరో పేరు అయిన సూపర్ స్టార్ కృష్ణ ఎంతోమంది అభిమానించే నటుడుగా పేరు ప్రఖ్యాతులు గాయించి అభిమాన గుండెలో చిరస్థాయిగా నిలిచిన మహానీయుడని కొనియాడారు . అలాంటి వ్యక్తి మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు పెరుమాళ్ళపల్లి వీరబాబు, జిల్లా సహాయ కార్యదర్శి జి.సుధాకర్, యాసం శివ, నంద్యాల నరసింహారావు, మునగాల ఉదయ, శ్రీనివాస్, పిట్టల కృష్ సాయి, సునీల్, సంతోష్, పులిపాటి సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ భవన నిర్మాణానికి పాఠశాల విద్యా శాఖ అభివృద్ధికి నిధులు మంజూరు.

**ధన్యవాదాలు తెలియజేసిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.**



**భద్రాచలం మే 31 మీ వార్త:**

శనివారం తెలంగాణ రాష్ట్రంలో (20) అసెంబ్లీ నియోజకవర్గాలలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ భవన నిర్మాణానికి పాఠశాల విద్యా శాఖ రూ.4,000.00 కోట్ల (రూపాయలు నాలుగు వేల కోట్లు పరిపాలనా అనుమతి ఉత్తర్వులలో మారుమూల గిరిజన భద్రాచలం నియోజకవర్గానికి గుర్తించి గిరిజన ప్రాంత ప్రజలు చదువుకొని ఉన్నత స్థాయి ఎదగాలని ముందస్తు ఆలోచనతో విద్యాశాఖ అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేసిన రాష్ట ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి భద్రాచలం నియోజకవర్గ ప్రజల తరుపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.

## గిరిజనులకు రాజకీయ చైతన్యం చాలా అవసరం ఎమ్మెల్యే తెల్లం.

**భద్రాచలం మే 31 మీ వార్త:**



భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు జై బాపు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ఏఐసీసీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ టీపీసీసీ అధ్యక్షులు బి మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాష్ట్ర ఎఫ్డిసి చైర్మన్ పొదెం వీరయ్య, వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలతో కలిసి శ్రమదానంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం కిన్నెరసాని గిరిజన బాలుర గురుకుల వసతిగృహంలో నిర్వహించబడింది విద్యార్థులకు శుభ్రమైన వాతావరణం కల్పించాలనే ఉద్దేశ్యంతో వసతి గృహ పరిసరాల్లో శ్రమదానం జరిగింది. అనంతరం ఉమ్మడి ఖమ్మం జిల్లాస్థాయి గిరిజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగిన శిక్షణ శిబిరానికి ఆయన హాజరయ్యారు ఈ శిక్షణ శిబిరంలో గిరిజన నాయకులకు రాజకీయ చైతన్యం, హక్కులపై అవగాహన కల్పించారు రాజ్యాధికారంలో గిరిజనులకు సమానహక్కులు కల్పించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తుందని ఆయన తెలిపారు.

## విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న మాజీ ఎంపీపీ దంపతులు

**నాణ్యమైన విద్యకు చిరునామా ఓం అదిత్య గాయత్రి - మాజీ ఎంపీపీ మాలోత్ శకుంతల**

**చీమలపాడులో ఆత్మీయ సమ్మేళనం**

**కారేపల్లి మే 31 మీ వార్త ప్రతినిధి:**



నాణ్యమైన విద్యకు ఓం అదిత్య గాయత్రి స్కూల్ చిరునామాగా నిలుస్తుందని సింగరేణి తాజా మాజీ ఎంపీపీ మాలోత్ శకుంతల కిషోర్ అన్నారు. తిమ్మారావుపేట ఓం అదిత్య గాయత్రి స్కూల్ దశాబ్ద ఉత్సవాల సందర్భంగా శనివారం చీమలపాడులో అత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గన్న మాజీ ఎంపీపీ మాట్లాడుతూ ఓంఆదిత్య గాయత్రిలో శిక్షణ పొందిన ఎందరో విద్యార్థులు నవోదయ, సైనిక్, ఏకలవ్య మోడల్ స్కూల్, వివిధ గురుకులాలలో సీట్లు సాధించారన్నారు. పదేండ్ల కాలంలో క్రమశిక్షణతో కూడిన ఉత్తమ విద్యను అందించిన స్కూల్ ప్రిన్సిపాల్ దాసరి రమేష్, ఉపాధ్యాయులను అభినందించారు. ఈసందర్భంగా ఓ అదిత్య గాయత్రి స్కూల్లో శిక్షణ పొంది ప్రతిష్టాత్మక విద్యా సంస్థలలో సీట్లు సాధించిన 30 మంది విద్యార్థులకు ప్రోత్సహక బహమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ దాసరి రమేష్, చీమలపాడు సర్పంచ్ మాలోత్ కిషోర్, ఉపాధ్యాయులు ప్రసాద్, హుస్సేన్‌బీ తదితరులు పాల్గొన్నారు..

## దివ్యాస్ వేసవి క్యాంపు విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రధానం

**సత్తుపల్లి మే 31 మీ వార్త ఆర్ సి:**




దివ్యా స్ అకాడమీ ఆధ్వర్యం లో శనివారం రోజు వేసవి శిబిరం ముగింపు వేడుకను ఘనంగా నిర్వహించటం జరిగింది.గత 5 వారల పాటు జరిగిన ఈ క్యాంపు లో పిల్లలు కమ్యూనికేషన్ స్కిల్స్, అబాకస్ , మెంటల్ మ్యాథ్స్ తో పాటుగా అనేక విషయాల మీద అవగాహన పొంది,తమ భవిష్యత్తుకు కావలసిన నైపుణ్యాలు ప్రాక్టికల్ గా నేర్చుకున్నారు. ముగింపు వేడుకలో దివ్యాస్ అకాడమీ వ్యవస్థాపకులు, చైర్మన్ బగ్గినేని దివ్య మట్లాడుతూ,పిల్లలకి వేసవి శిబిరాలు ద్వారా వారి విశ్వాసాన్ని,కాగ్నిటివ్ స్కిల్స్ ని, కొత్త స్నేహాలని ఏర్పరచుకొని సెలవుల నీ చాలా ఆనందంగా గడపగలిగారని చెప్పారు. ఈ వేసవి క్యాంపులో పిల్లలు వాళ్ళు నేర్చుకున్న అంశాల మీద మాట్లాడి చివరగా సర్టిఫికెట్స్ కూడా పొందడం జరిగింది.ఈ కార్యక్రమంలో పోలేపల్లి క్రిష్ణ ప్రసాద్ ,టీచర్ సౌజన్య అకాడమీ పిల్లలు వారి యొక్క తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు,..

# సమర్థవంతంగా విదుల నిర్వహణ.

**చేసిన సేవకు గుర్తింపుగా నెహ్రూ అవార్డు.**

**ఇన్చార్జి డిజిఎం బి వివిన్ రాజు.**

**కారేపల్లి మే 31 మీ వార్త ప్రతినిధి:**





గత 25 సంవత్సరాలుగా గుర్రం హనుమంతరావు మాదారం డోలమైట్ మైన్ నందు ఎలక్ట్రిషన్ ఫోర్ మెన్ గా సమర్థవంతంగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న అతను ఆయురారోగ్యాలతో ఉండాలని డోలమైట్ మైన్ ఇన్చార్జి డీజీఎం బివిఎన్ రాజు అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ అనుబంధ సంస్థ డోలమైట్ నందు శనివారం పదవి విరమణ చేస్తున్న గుర్రం హనుమంతరావు కు డోలమైట్ యాజమాన్యం రిటైర్మెంట్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా గుర్రం హనుమంతరావు శోభారాణి దంపతులను యాజమాన్యం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఇన్చార్జి డిజిఎం మాట్లాడుతూ డోలమార్ట్ మైన్ నందు 25 సంవత్సరాలుగా ఎలక్ట్రిషన్ ఫోర్ మెన్ గా విధులు నిర్వహిస్తూ మంచి గుర్తింపు సాధించగలిగారన్నారు.ప్లాంట్ కన్స్ట్రక్షన్ లో కాంట్రాక్టు కార్మికుడు గా చేరి పని లోని మెళుకువలు నేర్చుకున్నారన్నారు.. తదుపరి ఎలక్ట్రికల్ సెక్షన్ లో హెల్పర్ గా చేరి విశిష్ట సేవలు అందించి పై అధికారుల తోటి కార్మికుల మన్ననలు కొందరు అన్నారు వీరి పని తనమునకు గుర్తింపు గా సి.ఆర్.ఎస్ లో ఆటో ఎలక్ట్రీషియన్ గా శాశ్వత వుపాధి పొందినారు. 2017 సంవత్సరములో ఎలక్ట్రికల్ సెక్షన్ కి తిరిగి వచ్చి ఎన్నో అత్యవసర సేవలు 24/7 సేవలు అందించి, 2020 సంవత్సరములో అత్యంత ప్రతిష్టాత్మకరమైన జవహర్ లాల్ నెహ్రూ అవార్డు గ్రహీత గా యాజమాన్యం మన్ననలు పొందినట్లు తెలిపారు. విధి నిర్వహణలో సమయ పాలన, క్రమశిక్షణ, కఠినమైన బాధ్యతలు ఇష్ట పూర్తిగా స్వీకరించి పూర్తి చేయుట, అందరికీ అందు-బాటులో ఉంటూ, ఒక సోదరుడిలా సత్సంబంధాలు కొనసాగించారన్నారు ఈనాడు ఉద్యోగ విరమణ చేస్తున్న హనుమంత రావు గారి శేష జీవితం సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ చిట్టి రాజు ఉద్యోగులు కుటుంబ సభ్యులు గుర్రం శోభారాణి ఉదయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు..

# ఈ వరద- నీటికి దారేది?







**అస్తవ్యస్తంగా డ్రైనేజీల నిర్మాణం!.**

**వర్షాలు వస్తే ఇదే సమస్య!**

**శాశ్వత పరిష్కారం లేదా?.**

**కారేపల్లి మే31 మీ వార్త ప్రతినిధి:**

ఇది చెరువు కాదు మాదారం ప్రధాన రహదారి మార్గంలో భారీ వర్షానికి రహదారిపై నుంచి పోయిన వరద నీరు. రహదారుల నిర్మాణం చేసినప్పుడు అస్తవ్యస్తంగా డ్రైనేజీలో నిర్మాణం చేపట్టడంతో స్వల్ప వర్షం వచ్చిన వరద నీటితో రహదారులు చెరువులను తలపిస్తున్నాయి. కొన్ని సంవత్సరాలుగా ఈ రహదారి మార్గంలో ఇదే పరిస్థితి నెలకొన్న గ్రామపంచాయతీ పట్టించుకోకపోవడం విస్మయం కలిగిస్తుంది. సింగరేణి మండలం మాదారం గ్రామంలో శు క్రవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి మాదారం గ్రామంలో ప్రధాన రహదారి ప్రక్కనే రెండు ఇళ్లలో భారీగా వరద నీరు ప్రవేశించింది. ఈ వరద నీరు ఎటు వెళ్లే మార్గం లేక రహదారిపైనే మూడు అడుగుల లోతు నీళ్లు నిలిచాయి. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి సింగరేణి మండలం మాదారం గ్రామంలో ప్రధాన రహదారి మార్గము నందు రైస్ మిల్లు సమీపంలో భారీ వరద నీరు నిండుకోవడంతో రహదారిపైనే మూడు అడుగులకు పైగా వరద నీరు చేరుకుంది దీని ప్రభావంతో సమీపంలోని రెండు ఇళ్లలో వరద నీరు ప్రవేశించింది. సమాచారం తెలుసుకున్న పంచాయతీ సిబ్బంది తాత్కాలికంగా విద్యుత్ మోటార్ తో వరద నీరు తొలగించే ప్రక్రియ చేపట్టారు. అయితే గత కొన్ని సంవత్సరాలుగా ఈ మార్గంలో స్వల్ప వర్షం కురిసిన రహదారిపైనే నీరు ఉంటుంది. అయితే గతంలో రహదారి నిర్మాణం చేపట్టినప్పుడు డ్రైనేజీ ఏర్పాటు లోపభూయిష్టంగా ఉండటంతో మురికి నీరు సైతం దిగువ ప్రాంతాల్లో నిలవ ఉంటుంది. ఇదే రహదారి మార్గంలో రెండు ప్రాంతాల్లో వరద నీరు రహదారిపై ఉండటంతో స్థానిక ప్రజలు వర్షం వస్తే నానా ఇబ్బందులు పడటం పరిపాటయింది. గ్రామ పంచాయతీ తాత్కాలిక పనులు చేపట్టకుండా శాశ్వతంగా వరద నీరు దిగువ ప్రాంతానికి వెళ్లేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ విషయమై ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ ను వివరణ అడగ్గా గ్రామపంచాయతీకి నిధులు మంజూరైన తర్వాత ఆ ప్రాంతంలో వరద నీరు చేరకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు..

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు....

**అశ్వాపురం సీఐ అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు...**

**ఎస్ఐ మధు ప్రసాద్...**




**అశ్వాపురం మే 31 మీ వార్త ప్రతినిధి:**

అశ్వాపురం సీఐ అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు అశ్వాపురం ఎస్ఐ మధు ప్రసాద్ వాహనదారులకు కొన్ని హెచ్చరికలు చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపినా, ట్రాఫిక్ నియమాల పాటించాలని అశ్వాపురం ఎస్ఐ మధు ప్రసాద్ సూచించారు.అలాగే మండల కేంద్రంలోని పెట్రోల్ బంక్ వద్ద వాహనాల తనిఖీలు చేపట్టారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపిన, ట్రాఫిక్ నియమాలు పాటించని వాహనాదారులు, మైనర్లు వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడితే వాహన యజమానులపై చర్యలు తీసుకుంటామని అన్నారు.రిజిస్ట్రేషన్ నెంబర్ లేకుండా వాహనం నడిపినా, నంబర్ ప్లేట్ తొలగించినా కేసులు నమోదు చేస్తామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగి విలువైన ప్రాణాలు గాలిలో కలిసిపోతాయని, మృతుడిపై ఆధారపడ్డ కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. వాహనాలు నడిపే సమయంలో ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, హెల్మెట్ తప్పని సరిగా ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ పత్రాలు కలిగి ఉండాలని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా కొందరు వాహనదారులు ట్రాఫిక్ ఈ చలానా నుంచి తప్పించుకోవడం కోసం వాహనాలపై ఫ్యాన్సీ నెంబర్‌తో పాటు తప్పుడు నంబర్లు సైతం ఏర్పాటు చేసుకుంటున్నారని, కొందరు కావాలనే వాటిని తొలగించడం, నంబర్ ప్లేట్ గుర్తించకుండా, నెంబర్ ప్లేట్ విరగ్గొట్టడం చేస్తున్నారన్నారు. వాహనా తనిఖీల్లో పట్టుబడితే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రమేష్ సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు...

# పంచాయతీనే ముద్దు.. మున్సిపాలిటీ వద్దు

- మేధావులారా మేలుకోండి..!
- యువకుల్లారా ఆలోచించండి
- కార్మిక, కర్షిక సోదరులారా కదలిరండి
- ప్రజలారా ముందుకు సాగుదాం రండి
- రాజకీయ గ్రహణాలను తొలగిద్దాం
- మణుగూరు అభివృద్ధికై ముందుకు కదులుద్దాం
- మున్సిపాలిటీ ఏర్పడి 20 ఏళ్లు
- అయినా అభివృద్ధి, ప్రగతి జాడేది..?
- రాజకీయ నాయకుల స్వార్థం..ప్రజలకు శాపం
- సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నే రవి





**మణుగూరు మే 31 మీ వార్త ప్రతినిధి:**

నిర్మాణాత్మక, శాశ్వత ప్రజా ప్రయోజనాల కోసం తీసుకొనే నిర్ణయాలను మాత్రమే ప్రజలు హర్షిస్తారని, తమ తాత్కాలిక రాజకీయ భవిష్యత్ కోసం కొందరు రాజకీయ నాయకులు స్వార్థ ప్రయోజనాల కోసం ఆలోచించి వ్యవస్థలను, సంస్థలను నిర్వీర్యం చేసి మణుగూరు మున్సిపాలిటీ ఏర్పాటు చేశారని,అదే ఇక్కడి ప్రజలకు తీరని శాపంగా మారిందని, అలాంటి నాయకులు స్వార్థపు ఆలోచనలతో చేసే పనులతో ప్రజాగ్రహానికి గురి కాబడతారన్నది నేటి పాలకులలు గుర్తెరగాలని ప్రముఖ సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నే రవి అన్నారు. మణుగూరు మున్సిపాలిటీ ఏర్పడి నేటితో 20 సంవత్సరాలు పూర్తయిందని, అయినా పట్టణంలో ని వార్డులలో ప్రగతి అభివృద్ధి జాడ మచ్చుకైన కనిపించడం లేదని, మున్సిపాలిటీ వద్దు పంచాయతీ ముద్దు అంటూ ప్రజలు భావిస్తున్నారని, శనివారం ఆయన మీడియాకు ఓ బహిరంగ ప్రకటన విడుదల చేశారు. 2018లో అనాటి పాలకులుమణుగూరు మున్సిపాలిటీలో రేగుల గండి, చెరువు ముందు సింగారం అశోక్ నగర్ ఇప్పల సింగారం కూనవరం మద్దలగూడెం గ్రామాలను మున్సిపాలిటీలో విలీనం చేయాలని, ఆనాటి కలెక్టర్ వినతి పత్రం అందజేశారని, 2017 వ సంవత్సరంలో జీవో నెంబర్ 200 ద్వారా నాటి గవర్నర్ నరసింహన్ ద్వారా మున్సిపాలిటీలో ఎన్నికలు నిర్వహించాలని ప్రయత్నించారని, నేడు ఆనాటి పాలకులే తిరిగి ఈనాటి పాలకులుగా మున్సిపాలిటీ పరిధిలోని అన్నారం, రాయి గూడెం, కుంకుడు చెట్ల గుంపు, కమలాపురం గ్రామాలను తిరిగి పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని కోరుతూ 2025 మార్చి 12న స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి పత్రం అందజేశారని, ఆనాడు మేజర్ పంచాయతీ గా ఉన్న మణుగూరును మున్సిపాలిటీగాఏర్పాటు చేసినరే తిరిగి మున్సిపాలిటీ వద్దు పంచాయతీ కావాలంటూ ఎలా ప్రతిపాదనలు పంపుతారు అంటూ రవి ప్రశ్నించారు. పాలకుల రెండు నాలుకల ధోరణి ఇది నిదర్శనంగా కనిపిస్తుందని ఆయన తెలిపారు. 2005 సంవత్సరంలో ఏర్పడిన మణుగూరు మున్సిపాలిటీ నేటితో 20 సంవత్సరాలు గడిసాయని, ఏ ఒక్క పక్క సమగ్ర అభివృద్ధి జాడలే లేవన్నారు. అభివృద్ధికి ఆమడ దూరంలో అన్నారం, చిన్నరాయి గూడెం, గ్రామాల ప్రజలు దుర్భర జీవితాన్ని గడుపుతున్నారన్నారు. భారీగా పనులు వసూలు చేస్తున్న అందుకు తగ్గ అభివృద్ధి ఎందుకు జరగడం లేదన్నారు. మున్సిపాలిటీలో కొందరు రాజకీయంగా ఆర్థికంగా అభివృద్ధి చెందరే తప్ప సాటి గిరిజన ప్రజా నికం లో మాత్రం ఎటువంటి అభివృద్ధి లేదన్నారు. యువకులు,కార్మిక, కర్షిక ప్రజలందరూ ఆలోచించి రాజకీయ గ్రహణాలను తొలగించి,ఓట్ల కోసం, రాజకీయ ఉనికి కోసం పాటుపడే నాయకులకు బుద్ధి చెప్పాలని కోరారు. 20 సంవత్సరాల మున్సిపాలిటీగా అనేక గిరిజన గ్రామాల ప్రజలు ఉపాధి హామీ పథకానికి దూరమయ్యారని, అలాగే రైతులు కేంద్ర ప్రభుత్వ పథకాలను అందుకోలేక అనర్హులుగా మిగిలిపోయారన్నారు. మున్సిపాలిటీ ఏర్పటుతో సరాసరి ఒక్కొక్క కుటుంబానికి ఉపాధి హామీ పథకం మరే ఇతర కేంద్ర ప్రభుత్వ పథకాలను అందుకోలేక 20 లక్షల రూపాయల వరకు ఆర్థికంగా నష్టపోయారన్నారు. ఇటీవల ఏర్పడిన కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో ఏజెన్సీ మండలం లోని చుంచుపల్లి మండలం ను తొలగించి కార్పొరేషన్ ఏర్పాటు చేసారని, పూర్తిగాఏజెన్సీ ప్రాంతమైన మణుగూరు లో మున్సిపాలిటీనితో ప్రజలు ఆర్థిక స్థితిగతులను కోల్పోయినా రాని విమర్శించారు. గతంలో 2022 లో 200రూ. ఉన్న నల్ల బిల్లును న్యాయ పోరాటం ద్వారా 100/ మార్పించి ప్రజలకు నాయ్యంచేసానని,2020 లో మున్సిపాలిటీలో పన్నుల మీద పోరాడి ,బార్ అండ్ రెస్టారెంట్ అనుమతులను అడ్డుకున్నాననితెలిపారు. అలాగే నాటి హైకోర్టు న్యాయ వాది నేటి హైకోర్టు న్యాయ మూర్తి ద్వారా మణుగూరుమున్సిపాలిటీని తొలగించి పంచాయతీ గా మార్చేందుకునాయ్య పోరాటం చేస్తున్నామనిత్వరలోనే విజయం సాధిస్తామనిచెప్పారు. రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రజలు అవకాశం కలిపిస్తే పోటీలో నిలిస్తానని, ప్రతిఒక్కరికి అండగా నిలిసి విద్య, వైద్యం,ఉపాధి, విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కోసం పనిచేస్తానని తెలిపారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యధిక ప్రజల భాగస్వామ్యానికి ఆనవాలు మన పంచాయతీలు. ఇవి పరిపాలనా వికేంద్రీకరణ నమూనాలని,అంతే కాకుండా ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలకు అత్యంత చేరువగా ఉండే ప్రజాప్రతినిధి వ్యవస్థ అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. పల్లెలే దేశానికి పట్టుకొమ్మలని, పల్లెల ప్రగతే, దేశ ప్రగతి అని మహాత్మా గాంధీ కలలుకన్న గ్రామ స్వరాజ్యం ఎన్ని చట్టాలు చేసినా, నేటికీ అది కలగానే మిగిలిపోయిందని కానీ దానిని సాధించేందుకు ప్రతి ఒక్కరూ తనతో కలిసి రావాలని పిలుపునిచ్చారు.నిరంతర శాఖాపరమైన అధికారుల సమీక్షలతో స్థానిక సంస్థలను స్థానిక ప్రభుత్వాలుగా గుర్తించిన నాడే నిజమైన ప్రజాస్వామ్యం గ్రామ స్థాయికి చేరుతుందన్నారు. అప్పుడే గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సిద్ధిస్తుందని, యువకులు మేధావులు, కార్మికులు, కర్షకులు, జర్నలిస్టు సోదరులు అంతా కలిసి ముందుకు కదలాలని, 20 ఏళ్ల మున్సిపాలిటీ ప్రగతిని, ప్రతి గ్రామానికి చేర్చాలని, మున్సిపాలిటీ వద్దు.. పంచాయతీ ముద్దు అంటూ ముందు రావాలి..

## జనరల్ మేనేజర్ కార్యలయం ఏరియా వర్క్ షాప్ లను ప్రారంభించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి.

- ఆర్థిక, ప్రణాళిక ఇంధనశాఖామాత్యులు భట్టి విక్రమార్క మల్లు.
- సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ ఐఆర్ఎస్





**సింగరేణి మే 31 మీ వార్త:**

కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యం లో కొత్తగూడెం ఏరియా 3ఇంక్లైన్ నందు నిర్మించిన జనరల్ మేనేజర్ కార్యలయం ఏరియా వర్క్ షాప్ లను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక, ప్రణాళి ఇంధనశాఖా భట్టి విక్రమార్క మల్లు సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ ఐఆర్ఎస్ మే 31 శనివారము రోజున ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా పాల్గొని ప్రారంబించడం జరిగింది.ఈ సంధర్భముగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక, ప్రణాళిక ఇంధనశాఖామాత్యులు భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ తెలంగాణ రాష్ట్రానికి తల మానికం అని ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ను అభివృద్ధి బాటలో నడిపిస్తున్న కార్మికులకు అభినందనలు తెలిపారు.సింగరేణి పరి వాహక ప్రాంతంలో ఉన్న బొగ్గు గనుల బ్లాకులను ఇతర సంస్థలకు వెళ్లకుండా సింగరేణికి ఆ బ్లాకులు వచ్చేలా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు.సింగరేణి ఛైర్మన్ %u% మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్ మాట్లాడుతూ ఈ రోజు ఎంతో ఆనందకరమైన రోజు. సింగరేణి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు, సహాయ సహాకారాలు, ప్రోత్సాహం ఉంటుందన్న భరోసా నింపేందుకు ఈ రోజు ముఖ్య అతిథిగా విచ్చేసి న ఉప ముఖ్యమంత్రి , ఇంధన శాఖామాత్యులు భట్టి విక్రమార్క మల్లు కి సింగరేణీయులందరి తరుపున కృతజ్ఞతలు తెలుపుతూ తెలంగాణ కోట్లాది మంది జీవితాల్లో వెలుగులు నింపుతోంది. సింగరేణి ఉత్పత్తి చేసి సరఫరా చేస్తున్న బొగ్గుతో దేశంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలతో పాటు సిమెంట్, స్పాంజ్ ఐరన్, హెవీ వాటర్ ప్లాంట్, సిరామిక్స్, ఫార్మా తదితర 2 వేల కంపెనీల మనుగడ కోసం అక్కడ పనిచేస్తున్న లక్షలాది మంది ఉపాధికి బాటలు వేస్తోంది.సింగరేణి అంటే బొగ్గు ఉత్పత్తి చేసే కంపెనీగా చాలా ఏళ్లుగా గుర్తింపు ఉంది. కానీ నేడు మనం చేపట్టిన వ్యాపార విస్తరణ చర్యలతో సింగరేణి కాలరీస్ అంటే థర్మల్ విద్యుత్ రంగంలోనూ, సోలార్ విద్యుత్ ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ఉత్పత్తిలోనూ తనదైన మార్కును చాటుతోంది. దేశంలోని బొగ్గు సంస్థల్లో థర్మల్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి రంగంలోకి అడుగు పెట్టిన తొలి బొగ్గు కంపెనీగా గుర్తింపు పొందింది. రాష్ట్ర ఇంధన అవసరాలను తీర్చడంలో సింగరేణి థర్మల్ ప్రాజెక్టు ఎప్పుడూ ముందు వరుసలో ఉంటుందని అన్నారు. ఈరోజు కొత్తగూడెం 3ఇంక్లైన్ నందు నిర్మించిన జనరల్ మేనేజర్ కార్యలయం ఏరియా వర్క్ షాప్ లకు దాదాపుగా 7.66 కోట్ల వ్యయంతో నిర్మించమని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక, ప్రణాళిక ఇంధనశాఖా భట్టి విక్రమార్క మల్లుతో పాటు కొత్తగూడెం శాశన సభ్యులు కునంనేని సాంబ శివ రావు వైరా శాశన సభ్యులు రాందాస్ మాలోత్ కొప్పుల రాజు, ఎస్సి %u% ఎస్టి, ఓబిసి నేషనల్ కొర్డినేటర్, సింగరేణి సి%u%ఎండి ఎన్.బలరామ్, ఐఆర్ఎస్, భద్రాద్రి జిల్లా ఎస్పి బి. రోహిత్ రాజు, ఐపిఎస్ డైరక్టర్(ఈ%u%ఎం) డి.సత్యానారాయణ రావు , డైరక్టర్(ఆపరేషన్ ) ఎల్.వి. సూర్యనారాయణ , డైరక్టర్(పా) %u% (పి%u%పి) కొప్పుల వెంకటేశ్వర్లు, గుర్తింపు సంఘం ఏఐటియూసి డిప్యూటీ జనరల్ సెక్రెటరీ మిర్యాల రంగయ్య, ప్రాతినిధ్య సంఘం ఐఎన్టియూసి జనరల్ సెక్రటరీ శ్రీబి.జనక్ ప్రసాద్, సిఎంఓఏఐ వైస్ ప్రెసిడెంట్ పి. రాజీవ్ కుమార్, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెమ్ రాజు, కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ సెక్రెటరీ వి. మల్లికార్జున రావు, కొత్తగూడెం వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్, అధికారులు, పోలీస్ సిబ్బంధి, ఉద్యోగులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## 2024-25 జీడీపీ వృద్ధి 6.5 శాతం



గత ఆర్థిక సంవత్సరం (2024-25) నాలుగో త్రైమాసికం (క్యూ4)లో జీడీపీ వృద్ధి రేటు మార్కెట్ అంచనాలను మించి ఏడాది గరిష్ఠ స్థాయి 7.4 శాతా నికి పెరిగింది. ప్రైవేట్ విని యోగం పుంజుకోవడంతో పాటు నిర్మాణం, తయారీ రంగాలు మంచి పనితీరును కనబర్చడం ఇందుకు దోహదపడింది. క్యూ4 వృద్ధి దన్నుతో 2024-25 ఆర్థిక సంవత్సరం మొత్తానికి జీడీపీ వృద్ధి 6.5 శాతంగా నమోదైంది. ఇది నాలుగేళ్ల కనిష్ఠ స్థాయి, 2023-24 వృద్ధి రేటు 9.2 శాతంతో పోలిస్తే బాగా తగ్గినప్పటికీ, ఈ ఫిబ్రవరిలో కేంద్ర ప్రభుత్వం అంచనా వేసిన స్థాయిలోనే ఉంది. అంతేకాదు, చైనాతో పోలిస్తే భారత్ మెరుగైన స్థితిలో ఉంది. ఈ జనవరి-మార్చిలో చైనా జీడీపీ వృద్ధి 5.4 శాతమే. వార్షిక, త్రైమాసిక వృద్ధిపరంగా ప్రపంచంలో వేగంగా వృద్ధి చెందుతున్న బడా ఆర్థిక వ్యవస్థగా భారత్ తన అగ్రస్థానాన్ని కొనసాగించింది. వరుసగా నాలుగేళ్లుగా భారత్ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లోకెల్లా అధిక వృద్ధిని నమోదు చేస్తోంది. గత ఆర్థిక సంవత్సరం చివరి నాటికి భారత ఆర్థిక వ్యవస్థ పరిమాణం రూ.330.68 లక్షల కోట్లకు (3.9 లక్షల కోట్ల డాలర్లు) చేరుకుంది. తద్వారా ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంది. అమెరికా, చైనా, జర్మనీ, జపాన్ మొదటి నాలుగు స్థానాల్లో ఉన్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం (2025-26)లో 6.3-6.8 శాతం వృద్ధి రేటుతో భారత్ జపాన్‌ను అధిగమించి నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించే అవకాశాలున్నాయి. మరికొన్నేళ్లలో భారత ఎకానమీ సైజు 5 లక్షల కోట్ల డాలర్లకు చేరుకోవచ్చని అంచనా.

## జాతీయ మానవ హక్కుల కమిటీ సత్తుపల్లి మండల ప్రెసిడెంట్ గా ఐనంపూడి మధు నియామకం.



**సత్తుపల్లి మే 31 మీ వార్త ఆర్ సి:**

జాతీయ మానవ హక్కుల కమిటీ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ శ్రీ బద్దిపడగ శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా చైర్మన్ పత్తికొండ శ్రీనివాసులు సత్తుపల్లి మండల ప్రెసిడెంట్ గా ఐనంపూడి మధు ని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఇంత గొప్ప అవకాశాన్ని ఇచ్చిన రాష్ట్ర చైర్మన్ మరియు జిల్లా చైర్మన్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఇకనుంచి తన వంతు బాధ్యతగా సమాజంలో ఇక్కడ అన్యాయం జరిగినా ప్రశ్నిస్తానని ప్రభుత్వానికి పేద ప్రజలకు వారధిగా ఉంటూ ప్రజల సమస్యపై నిరంతర పోరాటం చేస్తూ వారికి ప్రజాక్షేత్రంలో న్యాయం జరిగేలా చూస్తానని తెలియజేశారు..

## అహల్య బయి హూల్కర్ కి ఘన నివాళులు అర్పించిన బీజేపీ...



**బోనకల్ మే 31 మీ వార్త ప్రతినిధి:**


హిందూ మత కార్యకలాపాలు, ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తూ రాజమాతగా పేరు ప్రఖ్యాతలు గావించిన మాల్వా రాజపురానీ అహల్య బయి హూల్కర్ జయంతి సందర్భంగా వారికి భారతీయ జనతా పార్టీ బోనకల్ మండల అధ్యక్షురాలు తాళ్లూరి మౌనిక సురేష్ ఘన నివాళులు అర్పించారు,ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మందపల్లి మోహన్ రావు,ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు తాళ్లూరు సురేష్ జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి జంపాల రవి,యువ మోర్చా మండల అధ్యక్షులు కాలసాని పరశురాం,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు మరిడు పరశురాముడు,మండల్ నాయకులు మరిది రామారావు,సైదేశ్వర రావు,ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## బుమ్రా బౌలింగ్ కోటా పూర్తి కానంత వరకూ.. మ్యాచ్ ముగియనట్లే: ఏబీ డివిలియర్స్



**ఇంటర్నెట్ డెస్క్:** ఐపీఎల్ 2025లో భాగంగా ముంబయి ఇండియన్స్ గుజరాత్ టైటాన్స్ మధ్య శుక్రవారం ఎలిమినేటర్ మ్యాచ్ జరిగింది. ఈ పోరులో తొలుత బ్యాటింగ్ చేసిన ముంబయి, గుజరాత్ ముందు 228 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. ఛేజింగ్‌లో గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 208 పరుగులు మాత్రమే చేయగలిగింది. దీంతో ముంబయి ఇండియన్స్ 20 పరుగుల తేడాతో ఈ మ్యాచ్‌ను గెలిచింది. పంజాబ్ కింగ్స్‌తో క్వాలిఫయర్ 2 ఆడేందుకు అర్హత సాధించింది. పరాజయం పాలైన గుజరాత్ టైటాన్స్ ఐపీఎల్ టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఈ మ్యాచ్‌లో జస్ప్రీత్ బుమ్రా కీలక సమయంలో వాషింగ్టన్ సుందర్‌ను తన అద్భుతమైన యార్కర్‌తో 48 పరుగుల వద్ద క్లీన్‌బౌల్డ్ చేశాడు. నాలుగో వికెట్‌కు సాయిసుదర్శన్‌తో కలిసి అతడు నెలకొల్పిన 84 పరుగుల భాగస్వామ్యానికి తెర దించాడు. ఇదే మ్యాచ్‌ను మలుపు తిప్పింది. ఈ విషయమై దక్షిణాఫ్రికా మాజీ క్రికెటర్ ఏబీ డివిలియర్స్ ఓ లైవ్ స్ట్రీమింగ్ ప్లాట్‌ఫాంతో మాట్లాడాడు. "బుమ్రాకు సరైన సమయంలో ముంబయి ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ బంతిని అందించాడు. సాయి సుదర్శన్ అతడి బౌలింగ్‌లో బాగా ఆడాడు. అందుకే బుమ్రాతో కాస్త ఆలస్యంగా బౌలింగ్ చేయించాడు. ఎప్పుడైతే జస్ప్రీత్ బుమ్రా తన కోటాలో మిగిలిన రెండు ఓవర్లు వేయడానికి వచ్చాడో.. అప్పుడే నా కుమారుడితో నేను.. 'అతడి బౌలింగ్ పూర్తయ్యేంత వరకు, ఈ మ్యాచ్ ముగియనట్లే' అన్నాను. తాను ఎందుకు అత్యుత్తమమో బుమ్రా ఈ మ్యాచ్‌లో మరోసారి నిరూపించుకున్నాడు' అని ఏబీ డివిలియర్స్ అన్నాడు. అలాగే ఈ సీజన్లో భీకర ఫామ్‌లో ఉన్న సాయిసుదర్శన్ వికెట్ కోల్పోవడంపై కూడా అతడు మాట్లాడాడు. 'రిచర్డ్ గ్లీసన్ బౌలింగ్‌లో 16వ ఓవర్లో సాయిసుదర్శన్ (80) పెవిలియన్ బాటపట్టాడు. ఇది కూడా మ్యాచ్‌కు మరో టర్నింగ్ పాయింట్. ఈ కీలకమైన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌కు ఏదీ తమకు అనుకూలంగా జరగలేదు. వాళ్లు మూడు క్యాచ్‌లు డ్రాప్ చేశారు. కుశాల్ మెండిస్ హిట్ వికెట్‌గా వెనుదిరిగాడు' అని డివిలియర్స్ ముగించాడు.

## నాలుగేళ్లలో రూ.8,000 కోట్ల పెట్టుబడులు





అపోలో హాస్పిటల్స్ ఎంటర్‌ప్రైజెస్.. వచ్చే మూడు నుంచి నాలుగేళ్ల కాలంలో రూ.8,000 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు ప్రకటించింది. ఈ పెట్టుబడులతో దేశవ్యాప్తంగా కొత్తగా 4,300 పడకలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపింది. కొత్త హాస్పిటల్స్ ఏర్పాటు సహా ప్రస్తుత హాస్పిటల్స్ విస్తరణ ద్వారా ఈ అదనపు పడకలను చేర్చుకోనున్నట్లు అపోలో హాస్పిటల్స్ పేర్కొంది. ఇప్పటికే తొలి దశలో 2,000 పడకల ఏర్పాటుకు సంబంధించిన పనులు సాగుతున్నాయని పేర్కొంది. జూబ్లీహిల్స్, సికింద్రాబాద్ హాస్పిటల్స్ విస్తరణ ద్వారా 160 పడకలు చేర్చుకోవటంతో పాటు గచ్చిబౌలిలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న హాస్పిటల్‌తో హైదరాబాద్‌లో మొత్తం పడకల సంఖ్య 1,400కు చేరుకోనుందని తెలిపింది. అలాగే బెంగళూరులో 200 పడకల సామర్థ్యం గల హాస్పిటల్ కొనుగోలుతో పాటు కొత్త హాస్పిటల్ ఏర్పాటుతో మొత్తం పడకల సంఖ్య 1,500కు చేరుకోనుందని పేర్కొంది. మరోవైపు పుణె, కోల్‌కతా, ఢిల్లీ ఎన్‌సీఆర్‌లో నెలకొల్పుతున్న హాస్పిటల్స్ కూడా ఈ ఏడాది అందుబాటులోకి రానున్నాయని తెలిపింది.

# 'మ్యాడ్' హీరో తొలి మూవీ ట్రైలర్ రిలీజ్

జూ. ఎన్టీఆర్ బావమరిది నార్నే నితిన్.. ఇప్పటికే హీరోగా మూడు సినిమాలు చేశాడు. అవే 'మ్యాడ్', 'మ్యాడ్ స్క్వేర్', 'ఆయ్'. అయితే ఇతడు పరిచయ చిత్రం మాత్రం వాయిదాలు మీద వాయిదాలు పడుతూనే ఉంది. అప్పుడెప్పుడో 2022లో లాంచ్ చేశారు. ఇన్నాళ్లకు దానికి మోక్షం కలిగింది. జూన్ 6న థియేటర్లలో విడుదల చేయనున్నారు. ఈ క్రమంలోనే తాజాగా ట్రైలర్ రిలీజ్ చేశారు. 'శ్రీశ్రీశ్రీ రాజావారు' పేరుతో తీసిన ఈ సినిమాలో నార్నే నితిన్?తో పాటు రావు రమేశ్, నరేష్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. 'శతమానం భవతి' ఫేమ్ సతీశ్ వేగ్నేశ దర్శకుడు. తాజాగా రిలీజైన ట్రైలర్ బట్టి చూస్తే.. ఓ పల్లెటూరి కుర్రాడు. ఓ అమ్మాయిని ప్రేమిస్తుంటాడు. కానీ సిగరెట్ అలవాటు వల్ల ఇతడి జీవితంలో ఎక్కడలేని కష్టాలన్నీ వస్తాయి. చివరకు ఏమైంది? హీరో సిగరెట్ అలవాటు మానేశాడా లేదా అనేదే స్టోరీలా అనిపిస్తుంది. విజువల్స్ చూస్తుంటే రిచ్‌గా ఉన్నాయి గానీ ట్రైలర్ మాత్రం అంతంత మాత్రంగానే అనిపించింది. ప్రమోషన్స్ మీద మాత్రం టీమ్ అస్సలు దృష్టి పెట్టలేదు. మరి కారణాలేంటో వాళ్లకే తెలియాలి. వచ్చే వారం థియేటర్లలో కమల్ హాసన్ 'థగ్ లైఫ్' మూవీ రిలీజ్ కానుంది. దీనిపై కాస్తోకూస్తో హైప్ ఉంది. మరి దీంతో పోటీపడి 'రాజావారు' మూవీ ఏం చేస్తుందో చూడాలి?





# పెళ్లి తర్వాత శోభిత మొదటి బర్త్ డే.. చైతూ ఎక్కడ సెలబ్రేట్ చేస్తున్నాడంటే..!

టాలీవుడ్ క్యూట్ కపుల్ నాగ చైతన్య,శోభిత ప్రస్తుతం విదేశాల్లో హాలీడేస్‌ను ఎంజాయ్ చేస్తున్నారు. ఇదే సమయంలో శోభిత దూళిపాళ బర్త్‌డే రావడంతో ఇంకేముంది  చైతూ ఆమె బర్త్‌డేని గ్రాండ్‌గా ప్లాన్ చేసినట్టు తెలుస్తుంది. గత ఏడాది డిసెంబర్‌లో వీరిద్దరి వివాహం కాగా, పెళ్లి తర్వాత నాగ చైతన్య, శోభిత మొదటి సారి బర్త్‌డే వేడుకలు జరుపుకుంటున్నారు. ఈ క్రమంలో నాగ చైతన్య..శోభితకి ఊహించని గిఫ్ట్ అందించాడని తెలుస్తుంది. మరోవైపు అక్కడ ఉన్న తన స్నేహితులతో కలిసి నైట్ పార్టీ కూడా జరపనున్నాడట. ఇందుకు సంబంధించిన వార్త వైరల్ అయింది. ఇక సోషల్ మీడియాలో అంత యాక్టివ్‌గా ఉండని నాగ చైతన్య తన భార్య బర్త్‌డేకి మాత్రం అదిరిపోయే పోస్ట్ పెట్టాడు. శోభితతో కలిసి ఉన్న ఫోటోను షేర్ చేస్తూ.. హ్యాపీ బర్త్ డే మై లేడీ అని పోస్ట్ చేశాడు. ఆ ఫోటోలో నాగ చైతన్య హ్యాండ్సమ్ లుక్‌తో కనిపిస్తున్నాడు. ఈ పిక్ నాగ చైతన్య సెల్ఫీ తీయగా, శోభిత ఆయన భుజం పై తల పెట్టుకుని ఉంది. ప్రస్తుతం ఈ సెల్ఫీని మోస్ట్ రొమాంటిక్ సెల్ఫీ అంటూ అభిమానులు సోషల్ మీడియాలో కామెంట్ చేస్తున్నారు. ఇక శోభిత బర్త్ డే అని తెలిసి అక్కినేని అభిమానులు, పలువురు సినీ ప్రముఖులు కూడా శోభితకి పుట్టిన రోజు విషెస్ చెబుతున్నారు. గతంలో శోభిత పలు సినిమాలు, వెబ్ సిరీస్‌లు చేసి అదరగొట్టింది. అయితే పెళ్లి తర్వాత కాస్త స్లో అయింది. ఇక శోభిత వచ్చిన వేళా విశేషం ఏంటో కాని నాగ చైతన్య తండేల్ రూపంలో పెద్ద హిట్ కొట్టాడు. ఈ చిత్రం చైతన్య కెరియర్‌లోనే బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. కాగా, సమంతతో విడిపోయిన తర్వాత కొన్నాళ్ల వరకు నాగ చైతన్య సోలోగానే జీవితాన్ని గడిపాడు. అయితే ఆ సమయంలోనే శోభితతో పరిచయం ఏర్పడింది. నాగ చైతన్య తనను ఫాలో అవుతున్నాడు అని తెలిసి ఆశ్చర్యపోయిన శోభిత తిరిగి ఫాలో అవ్వడం మొదలు పెట్టింది. ఇద్దరి మధ్య చాటింగ్ మొదలై, ఆ తర్వాత మీటింగ్స్ వరకు వెళ్లింది.ఒకరి భావాలు ఒకరికి నచ్చడంతో పెళ్లి చేసుకోవాలని డిసైడ్ అయి డిసెంబర్ 4న వివాహం చేసుకున్నారు.

## అఖిల్ అక్కినేని పెళ్లి.. సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానాన్ని అందించిన నాగార్జున దంపతులు



టాలీవుడ్ స్టార్ ఫ్యామిలీలలో ఒకటైన అక్కినేని ఇంటా మరోసారి పెళ్లిబాజాలు మోగనున్నాయి. గతేడాది నాగార్జున పెద్ద కొడుకు నటుడు నాగచైతన్య %-% శోభితా పెళ్లి జరుగగా.. తాజాగా అతడి చిన్న కొడుకు అఖిల్ కూడా పెళ్లి చేసుకోబోతున్నాడు. ప్రముఖ వ్యాపారవేత్త జుల్ఫీ రవ్డ్జీ కుమార్తె జైనబ్‌తో అఖిల్ నిశ్చితార్థం చేసుకున్న విషయం తెలిసిందే. గత ఏడాది నవంబర్ 26న వీరి నిశ్చితార్థం జరగగా.. జూన్ 6న పెళ్లి చేసుకోబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇదిలావుంటే తాజాగా అఖిల్ వెడ్డింగ్ కార్డుని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందజేశాడు నాగార్జున. శనివారం ఉదయం ముఖ్యమంత్రి నివాసానికి వెళ్లిన నాగార్జున, అమల దంపతులు సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం అఖిల్ వివాహ శుభలేఖను ఆయనకు అందించారు. ఈ సందర్భంగా నాగార్జున దంపతులు సీఎం రేవంత్ రెడ్డితో కాసేపు ముచ్చటించారు. అఖిల్ వివాహ ఏర్పాట్లు, సినీ విశేషాలపై సంభాషించినట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాగార్జున దంపతులను ఆప్యాయంగా పలకరించి, అఖిల్‌కు పెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. ఈ భేటీ సినీ, రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. కాగా ఇందుకు సంబంధించిన ఫొటోలు వైరల్‌గా మారాయి. అక్కినేని కుటుంబం నుండి సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టిన అఖిల్ 'సిసింద్రీ' (1994) చిత్రంతో బాలనటుడిగా వెండితెరపై కనిపించారు. ఆ తర్వాత 'అఖిల్' (2015) సినిమాతో హీరోగా ఎంట్రీ ఇచ్చాడు. ఆ తర్వాత హలో, మిస్టర్ మజ్ను, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్, ఏజెంట్ వంటి చిత్రాల్లో నటించిన కూడా ఇప్పటివరకు కెరీర్‌లో ఒక్క హిట్టు కూడా నమోదు చేయలేదు ఈ కుర్ర హీరో. ప్రస్తుతం అఖిల్ 'లెనిన్' అనే చిత్రంలో నటిస్తున్నారు. ఈ సినిమాకు కిశోర్ అబ్బూరు దర్శకత్వం వహిస్తుండగా, శ్రీలీల కథానాయికగా నటిస్తోంది.





# కాంపాక్ట్ బడ్జెట్‌లో పర్ఫెక్ట్‌గా చేసిన చిత్రమే 'స్కై': సినిమాటోగ్రాఫర్ రసూల్

మురళీ కృష్ణంరాజు, శృతి శెట్టి జంటగా నటిస్తున్న సినిమా "స్కై". ఈ చిత్రాన్ని వాలోర్ ఎంటర్ టైన్ మెంట్ స్టూడియోస్ బ్యానర్ లో నాగి రెడ్డి గుంటక, పృథ్వీ పెరిచెర్ల, శ్రీ లక్ష్మీ గుంటక, మురళీ కృష్ణంరాజు నిర్మిస్తున్నారు. పృథ్వీ పెరిచెర్ల దర్శకత్వం వహిస్తున్నారు. త్వరలో విడుదలకు సిద్ధమవుతున్న "స్కై" సినిమా నుంచి 'జర్నీ ఆఫ్ ఎమోషనల్ స్కై టీజర్' లాంఛ్ చేశారు. హైదరాబాద్ లో జరిగిన ఈ కార్యక్రమంలో మూవీ టీమ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హీరోయిన్ శృతి శెట్టి మాట్లాడుతూ – "స్కై" సినిమాలో నటించే అవకాశం రావడం సంతోషంగా ఉంది. ఈ అవకాశం కల్పించిన దర్శక నిర్మాతలకు థ్యాంక్స్. మా టీమ్ అంతా మనసు పెట్టి ఈ మూవీకి వర్క్ చేశాం. వీలైనంత త్వరగా "స్కై" సినిమాను మీ ముందుకు తీసుకురావాలని ఎగ్జైటింగ్ గా ఉన్నాం. మా సినిమా ప్రతి ఒక్క ఆడియెన్ కు నచ్చుతుంది. అన్నారు. హీరో, నిర్మాత మురళీ కృష్ణంరాజు మాట్లాడుతూ – నన్ను నేను హీరోగా కంటే ఒక నటుడిగా భావిస్తా. ఈ సినిమాలో ప్రతిభ గల టీమ్ తో వర్క్ చేయడం హ్యాపీగా ఉంది. రీసెంట్ గా మా మూవీ స్క్రీనింగ్ చేసినప్పుడు నా క్యారెక్టర్ ను మర్చిపోయి సినిమాను ఎంజాయ్ చేశా. నేను ఎలా నటించాను అని మా టీమ్ మెంబర్స్ ను అడిగితే ఎంకరేజింగ్ గా చెప్పారు. మా టీమ్ లో రసూల్ గారి లాంటి చాలా ఎక్స్‌పీరియన్స్ టెక్నీషియన్ ఉండటం ఎంతో కాన్ఫిడెన్స్ ఇచ్చింది. త్వరలోనే "స్కై" మూవీతో మీ ముందుకు వచ్చేందుకు ప్లాన్ చేస్తున్నాం. అన్నారు. సినిమాటోగ్రాఫర్ రసూల్ ఎల్లోర్ మాట్లాడుతూ – ఒక కాంపాక్ట్ బడ్జెట్ లో పర్ఫెక్ట్ గా ఒక మూవీ చేస్తే ఎలా ఉంటుంది అనేందుకు మా  "స్కై" సినిమా ఎగ్జాంపుల్. ఛాలెంజింగ్ గా తీసుకుని ఈ సినిమాకు ప్రతి ఒక్కరం పనిచేశాం. ఆ ప్రయత్నంలో సక్సెస్ అయ్యామని నమ్ముతున్నాం. డైరెక్టర్ పృథ్వీ పొయెటిక్ కథతో చాలా ప్యాషనేట్ గా ఈ మూవీని రూపొందించారు. మీ అందరికీ  ఈ సినిమా నచ్చుతుందని కోరుకుంటున్నా. అన్నారు. డైరెక్టర్ పృథ్వీ పెరిచెర్ల మాట్లాడుతూ – సినిమా మేకింగ్ అంటే ఏంటో, ఏ క్రాఫ్టులు కలిసి పనిచేస్తాయో అవగాహన తెచ్చుకుంటూ ఈ చిత్రానికి సన్నాహాలు చేసుకున్నాం. డైరెక్టర్ గా నాకు ఇది డెబ్యూ మూవీ. నేను ముందు ప్రొడ్యూసర్ నాగిరెడ్డి గారిని కలిశాను.  ఆ తర్వాత రసూల్ గారిని కలిశాను. సినిమా మీద ప్యాషన్ తో మేమంతా వర్క్ చేశాం. ఇటీవల "స్కై" మూవీ షో చూసి మూవీ చాలా బాగుందని అంతా చెప్పారు. చాలా హ్యాపీగా ఫీలయ్యాం. మనకున్న బడ్జెట్ లో మంచి సినిమా చేయగలం, ఆడియెన్స్ కు ఒక సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వగలం అనే నమ్మకం కలిగింది. ఇలాంటి మంచి కథలు తెరపైకి తెచ్చే ప్రయత్నం చేస్తూనే ఉంటాం. అన్నారు.

## చిరు- అనీల్ మూవీ ఫస్ట్ షెడ్యూల్ పూర్తి.. విశ్వంభర జాడే లేదేంటి..!

మెగాస్టార్ చిరంజీవి కుర్ర హీరోలకి పోటీగా సినిమాలు చేస్తున్నారు. ఆయన నటించిన విశ్వంభర ఎప్పుడో విడుదల కావలసి ఉన్నా, వీఎఫ్ఎక్స్ వర్క్స్ వలన వాయిదా పడుతుందని అంటున్నారు. మల్లిడి వశిష్ఠ డైరెక్షన్‌లో, యూవీ క్రియేషన్స్ నిర్మాణంలో రూపొందుతున్న ఈ సోషియో–ఫాంటసీ యాక్షన్ చిత్రంలో త్రిష కథానాయికగా నటించింది. కునాల్ కపూర్, ఆషికా రంగనాథ్ కీలక పాత్రల్లో నటించారు. ఎప్పుడో ఈ చిత్రం విడుదల కావలసి ఉన్నా ఈ సినిమా టీజర్‌లో వీఎఫ్ఎక్స్ నాణ్యతపై విమర్శలు రావడంతో, చిరంజీవి కొత్త టీమ్‌ను తీసుకొచ్చి మూవీకి మెరుగులు దిద్దిస్తున్నట్టు తెలుస్తుంది. విశ్వంభర సినిమా విడుదలను సెప్టెంబర్ 2025కి వాయిదా వేసే ఆలోచనలో నిర్మాతలు ఉన్నట్టు ఇటీవల వార్తలు వచ్చాయి. కాని ఇప్పటి వరకు మూవీ జాడే లేదు. ఈ ఆలస్యం అభిమానులను నిరాశపరుస్తున్నప్పటికీ, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా సినిమాను అందించాలని చిరంజీవి భావిస్తున్నారట. ఈ సినిమా బడ్జెట్ రూ. 150 కోట్ల నుంచి రూ. 200 కోట్ల వరకు ఉంటుందని అంచనా. మరోవైపు విశ్వంభర షూటింగ్ ఎప్పుడో పూర్తి చేసిన చిరంజీవి ఇప్పుడు అనీల్ రావిపూడి దర్శకత్వంలో మూవీ చేస్తున్నాడు. ఈ మూవీ షూటింగ్ జెట్ స్పీడ్ లో దూసుకుపోతుంది. ఆల్రెడీ మొదటి షెడ్యూల్ షూటింగ్ ను కూడా ఫినిష్ చేసుకుందట ఈ మూవీ. ఈ స్పీడ్ చూస్తుంటే అనీల్ రావిపూడి అనుకున్న దాని కన్నా ముందే ప్యాకప్ చెప్పేలా ఉన్నాడుగా రెండో షెడ్యూల్ ను కూడా రెడీ చేసేస్తున్నట్టు తెలుస్తుండగా ఈ మూవీ వచ్చే ఏడాది సంక్రాంతికి బాక్సాఫీస్ దగ్గర సందడి చేసేందుకు సిద్ధమైంది.